# విడిపోయాము!

యద్దనపూడి
సులోచనారాణి



కోరని తెలిసి గూడా నన్నిలా రహస్యంగా కలుసుకోవ టానికి వచ్చాను. పోనీ. అదంతాసరి. నువ్వెలాగైనా మీ మామయ్య దగ్గర మళ్ళీ చేరకూడదూ! ఎంతయినా తండ్రిలా పెంచిన మనిషి":

"అదే—ఆయన ధీమా! చిటికి మాటికి ప్రతి చిన్న విషయానికి దాన్నే ఆయుధంగా తీసుకుని విసురుతానంటాడు నామీద. మళ్ళీ చేరటానికి నాకేమీ అభ్యంతరంలేదు. కాని—కాని—ఆయన పెట్టిన షరతు నీకు తెలియదు."

"తెలుసు. అందులో తప్పేముంది? జరిగిన దానికి క్షమార్పణ కోరుకుని ఇంకెప్పుడూ అలా చెయ్యనని వ్రాసియిమ్మన్నాడు అంతేగ?—"

"అంతేగా!" రెట్టించినట్టు అని, "అంతేగా అని తేలికగా తీసిపారేస్తున్నావు నువ్వు. అందులో నాకు నా వ్యక్తిత్వమే కన్పిస్తోంది. వ్రాసి ఇవ్వటా నికి నేనేం పసిపిల్లాడినా! అసలు నా మాట మీద నమ్మకంలేనివాళ్ళకి వ్రాతలమీద ఎలా వస్తుంది. అయినా—ఇప్పుడు ఇంత దూరం వచ్చాక క్షమా ర్పణ కోరుకోటం అనేది అసలు అసంభవం."

"మీ మామయ్యతో పోట్లాడితే ఫలితం ఏమిటో తెలుసా?" నిశ్చలంగాచూస్తూ అడి గింది.

"ఎందుకు తెలియదు? ఇకనుంచి నా చేతికి ఒక్క చిల్లికాని రాదు. కట్టు బట్టలతో ఉండ టానికి, తింటానికి వెదుక్కుంటూ నేను బజార్లో నిలబడాలి. కాని—నేనేం కుంటివాడిని గుడ్డివాడినికాదుగా! నా కోసం నేను ఆమాత్రం సంపాయించుకోలేని అసమర్థుణ్ణి అనుకుంటున్నావా నువ్వు." రాజా భుజా లెగరేసాడు.

"అంతేనా?— అంతకంటే ఇంకేం నష్టపోవా నువ్వు?"

"ఇంకేం నష్టపోతాను!" ఆశ్చర్యంగా అడి గాడు.

"ఇంకేం నష్టపోతావు!" సుజాత అనుకరిస్తూ వెక్కిరించింది.

"సుజా"

"మీ మామయ్య వచ్చి జరిగిందంతా నాన్నకి చెప్తాడని తెలుసా? అదీ తెలియదా?"

"చెప్తే?—" అర్థం గానట్టు చూసాడు.

సుజాత నుదురు కొట్టుకుని "ఖర్మ! ఆమాత్రం అర్థం చేసుకోలేవూ? మా నాన్న చస్తే ఈ పెళ్ళికి ఒప్పుకోరు" అంది.

"మన పెళ్ళికి దీనికి ఏం సంబంధం ఉంది?"

"ఎందుకులేదూ?" ప్రపంచంలో ఎవరైనా చూస్తూ చూస్తూ కూతుర్ని ఉద్యోగం సద్యోగం లేని మనిషి కివ్వగలడా! అందులో మా నాన్న—"

"నే నెప్పటికీ ఉద్యోగం లేకుండా ఇలాగే వుండిపోతానా?"

"అదంతా అనవసరం. మా నాన్నకి అసలే నువ్వు క్రికెట్ ప్లేయర్‌వని మొదలే ఇష్టం లేదు. చెప్పలేదూ? మా అత్తయ్య మొగుడు క్రికెట్ ఆటలో నడుం విరక్కొట్టుకుని బ్రతి కున్నంతకాలం మంచంలో గడిపాడని—"

"అబ్బ సుజా ఆ సంగతి నువ్వు మీ నాన్న కలిసి ఇప్పటికి కనీసం ఓ వందసార్లయినా చెప్పి ఉంటారు" వెన్నెముక జలదరిస్తుండగా అన్నాడు రాజా.

# ఓడిపోయాను!

"ఇప్పుడెందుకు చెబుతున్నావో వినవే? దీనికి తోడు నువ్వు మీ మామయ్యతో పోట్లాడి ఇంట్లోంచి వెళ్ళిపోయావని నాన్నకి తెలిసింది. ఈ సందు చూసుకుని నాన్న నా కింకెవరితోనో ముడి పెట్టేస్తారు. నన్నసలు ఏ మాట గూడా ఎత్తనివ్వరు."

సుజాతకి దుఃఖం ముంచుకొచ్చింది.

"నన్నేం చెయ్యమంటావో చెప్పు" దీనంగా అడిగాడు.

"నువ్వు తక్షణం వెళ్ళి మీ మామయ్యని క్షమార్పణ కోరుకో!

"అది నా వల్లగాదు సుజా. వూరికే క్షమా ర్పణ గూడా కాదు. అసలు జన్మలో క్రికెట్ జోలికి పోనని వ్రాసి ఇవ్వాలిట. అంతకంటె నా ప్రాణం తీసిఇమ్మంటే నాకు తేలిక అవు తుంది" పాంట్ జేబుల్లో చేతులు పెట్టుకుని కిటికీవైపు తిరుగుతూ అన్నాడు.

"నా మాట విను." లాలిస్తున్నట్టుగా దగ్గ రగా వచ్చి భుజంమీద చెయ్యివేస్తూ "ముందు పెళ్ళి అయిపోనీ. ఆ తర్వాత నీ ఇష్టం. నీ మాట నే నెప్పు డైనా కాదన్నానా?" అంది మృదువుగా.

"వద్దు సుజా వద్దు. పెద్దవాళ్ళని మోసం చెయ్యటం నా కిష్టంలేదు."

"అయితే ఆట వదిలేసులే"

"చెప్పలేదూ నావల్లకాదని—" బాధగా అన్నాడు రాజా. సుజాత ఒకడుగు వెనక్కివేస్తూ "అయితే నాకో మాట చెప్పు. నీకు నేను ముఖ్యమా? ఆట ముఖ్యమా?"

"రెండూ" సుజాతవైపు తిరుగుతూ అన్నాడు.

"అంతేకాని నాకోసం దాన్ని వదులుకోలేవు కదూ!"

"ఆటమూలంగా నిన్ను కూడా వదులుకోలేను" తడుముకోకుండా వచ్చింది జవాబు.

సుజాత రెప్పవాల్చకుండా చూస్తూ నిలబడి పోయింది.

రాజా ఒకడుగు ముందుకువేసి సుజాత చేతిని అందుకోబోతూ, "పోనీ—మీ నాన్నకి చెప్పి ఒప్పు కోపోతే ఇంట్లోంచి వచ్చెయ్యి. రేపే రిజిష్టర్ మారేజ్ చేసేసుకుందాం" అన్నాడు. సుజాత రాజా కందకుండా చెయ్యి వెనక్కు లాక్కుంటూ, "అంత పని నేను చెయ్యగలననేనా నీ వుద్దేశ్యం?" అంది.

"ఎందుకు చెయ్యలేవు?"

"ఎలా చేస్తాను! ఎలా చెయ్యగలను! ఆలో చించడం వరకే నేర్చుకొంది మా తరం. ఆలోచించిన దల్లా ఆచరణలో పెట్టే ధైర్యం రావాలంటే మరో మూడు తరాలు ముందుకు పోవాలి."

"అందుకని—"

"అయినా పెద్దవాళ్ళని కాదని మన మెలా బ్రతుకుతాం! ఆ సాహసం నాకు లేదు. నన్ను నువ్వు పిరికిదాన్నవని హేళన చేసినాసరే! నా క్కావా ల్సిందల్లా. తెలిసిందల్లా—నువ్వు కావాలి అనుకో వటం. అంతే—చెప్పు. నేను కావాలా? వద్దా?"


అతనికి కోపం వచ్చింది "సుజా" అన్నాడు బిగ్గరగా.

"హుష్ ఎవరైనా వింటారు" సుజాత చుట్టూ చూసింది.

"నన్నర్థం చేసుకో సుజా"

"అయితే మాచ్ వదులుకోలేవన్నమాటేగా?"

"ఊహూ!" అడ్డంగా తల తిప్పాడు. ఆ మాట చెప్పటానికి ఒంట్లోవున్న శక్తినంతా కూడదీసు



[illegible]

"అంటే— అంటే— నే నవసరం లేదన్న మాటేగా"

సుజాత మొహం కోపంతో ఎఱ్ఱబడింది.

"కాదు మజా కాదు. కావాలి. ఎప్పటికీ కావాలి. ఈ జన్మకేకాదు. వేయి జన్మ లెత్తితే— ఆ వేయి జన్మాలు నువ్వు కావాలి."

"అంతేగాని ఇప్పుడు నువ్వేం తెచ్చుకోవు అంతేనా! నా కోసం మాచ్ మానావేవు. కనీసం ఆట్టం కూడా ఆడలేవు. ఛా నీ మనసులో నాకు [illegible] ప్రత్యేకత ఉన్నా?"

"అబ్బా! మళ్ళీ [illegible]" రాజా కళ్ళు మూసుకున్నాడు.

"నువ్వెంత బాధ పడతావో తెలుసు! నే వెళ్తున్నా"

"మజా!" రాజా అదోలాగా కళ్ళు తెరిచాడు.

"నే వెళ్తున్నా"

"నా మాట విను"

"నా ఈ ఒక్కమాట నువ్వు వింటే జీవితాంతం నీ మాటలన్నీ నేను వింటాను."

అతను మాట్లాడలేదు.

"మనుషుడా! సరి!" సుజాత వెళ్ళబోయింది. ఒక్క క్షణం ఆగి రోషంతోనూ, కోపంతోనూ మెరుస్తున్న కళ్ళతో "నీ అసలు స్వరూపం నా కిప్పుడు తెలిసింది. నువ్వెంత స్వార్థపరుడివని తెలిస్తే కనీసం ఊహించనైనా ఊహించ గలిగి ఉంటే నీ నీడ కూడా తొక్కేదాన్ని గాదు."

"మజా" అతను ఒకడుగు ముందుకు వేశాడు.

"ఎన్నాపేరుతో పిలవకు. ఈ క్షణంనుంచి సుజాత నీకు చచ్చిపోయింది. అయినా నీ కిప్పుడు కావాల్సింది సుజాత కాదుగా! గొప్పగా ఆటాడు అనే పొగడ్తలు. పేపర్లలో ఫొటోలు, పెద్దవాళ్ళతో పార్టీలు— ఫారిన్ వెళ్ళేందుకు అవకాశాలు. నీకు కావలసింది పేరు ప్రతిష్ఠలు ముఖ్యంగాని— వాటి మధ్య సుజాత మనసు ముక్కలైతే నీ కెందుకు? తన్నే నీ కెందుకు. అవును. నిజమే. సుజాతని చేసుకుంటే నీకేం ఒరుగుతుంది?" అని క్షణం సేపు ఊపిరి పీల్చుకుని "కాని— కాని— నీ కెందు లోనూ కలిసిరాదు. నా కన్నీళ్ళు నీకు శాపం గాక పోతే—"

"మజా!" రాజా వారిస్తున్నట్లు అరిచాడు.

సుజాత ఆగలేదు. అంటూనే ఉంది. "ఇప్పుడు దేన్ని చూసుకుని నన్ను గడ్డిపరక విలువ లేకుండా తీసేస్తున్నావో దేనికోసం నువ్వు ఆశల అలల మీద ఊగుతున్నావో అవి నీకు ఎండమావులు కాకపోతే—"

రాజా గుప్పెట్లు కోపం అణుచుకుంటున్నట్లు బిగపట్టుకున్నాడు.

"నువ్వెంతగా ఎదురు చూస్తున్న ఆ మాచ్‌లో నోడిపోతే—" వాక్యం పూర్తి కానేలేదు.

"షేమ్‌యూ!" సుజాత చెంప ఛెళ్ళుమంది. రాజా కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి. "ఎంత ధైర్యం నీకు?— నా వంటి కోరిన నువ్వు—" రాజా ఆగిపోయాడు. క్షణంసేపు ఇద్దరిమధ్య భయంకరమైన నిశ్శబ్దం ఏర్పడింది. ఒకళ్ళని ఒకళ్ళు తీవ్రంగా చూసుకున్నారు. చూస్తుండగానే సుజాత కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కదిలి పోయి, [illegible] ఆ కళ్ళని

# ఓడిపోయాను!

[illegible] రాజా కోపం మంచులా చల్లబడి పోయింది. మైకం విడిపోయింది. అప్పటికి తెలి సింది తనెంత హీనమైన పని చేశాడో! వెంటనే రెండు చేతులూ చాచి 'మజా' అంటూ బలంగా దగ్గరకు లాక్కోబోయాడు. కాని అప్పటికే సుజాత మెరుపులా అతని చేతుల కందకుండా తప్పించుకుని గిరుక్కున వెనక్కు తిరిగి రివ్వున పారిపోయింది. వెనకనుంచి అప్రయత్నంగా 'మజా' అన్న అతని పిలుపు గాలిలో కలిసిపోయింది. స్థాణువులా నిల బడిపోయాడు. ఏంచేశాడు తను! ఏమైంది తనకి ఇలా ఎందుకైంది. సుజాత గిరుక్కున తిరిగి వెళ్ళిపోవటంలో చేతిలో జేబురుమాలు జారి క్రింద పడిపోయింది. రాజా వెంటనే వంగి దాన్ని చేతి లోకి తీసుకుని, అక్కడినుంచి కదిలి గబగబా క్రిందకు వచ్చాడు.

అతను వస్తుండగానే నంబరు 7 బస్సు రావటం అందులో సుజాత ఎక్కెయ్యటం జరిగిపోయింది. అతను దగ్గరగా వచ్చేసరికి బస్సు కదిలి వెళ్ళి పోయింది. 'మజా' అన్న పిలుపు అతని పెదవుల మధ్య ఆగిపోయింది. చాచిన చేతిలో జేబురుమాలు అలాగే మిగిలిపోయింది. వెళ్ళిపోతున్న బస్సులో సుజాత రాజాని చూస్తూనే గిరుక్కున మొహం తిప్పేసుకోవటం, చీర కొంగుతో కళ్ళు తుడుచు కోవటం కన్పించిన దృశ్యం పదునైన రంపంలా మారి అతని హృదయాన్ని నిర్దాక్షిణ్యంగా చీల్చి పోయింది. సున్నితమైన దానిని, అతి ప్రియమైన దాన్నేదో హత్య చేసినట్టుగా బాధ పడుతూ చిత్తరువులా నిలబడిపోయాడు.

వ్యాపారి: మీాకు మళ్లీ జీతాలు పెరిగాయని విన్నాను నిజమేనాండీ!

పెద్దమనిషి: దానికి రెండింతలు నువ్విదివరకే రేట్లు పెంచేశావుగా! మళ్లీ యిప్పుడెందుకా గొడవ!

రామలింగేశ్వరరావు (మద్రాసు)

* * *

సుజాత యింటికి వచ్చేసరికి తండ్రి హాల్లోనే ఎదురైనాడు.

"ఎక్కడికెళ్ళావమ్మా?"

"రేణు దగ్గరకి నాన్నగారూ!"

తనంటే ఏమాత్రం విలువలేని మనిషికోసం తండ్రితో అబద్ధం ఆడటం ఎంత హీనం!

"రేణు యింతకుముందే మనింటిదగ్గర్నుంచి వెళ్ళింది. నీకోసం వచ్చి చూసిచూసి వెళ్ళింది"

సుజాత పెదవి కొరుక్కుని తడబడుతూ "అలాగా!" అంది. మళ్ళీ వెంటనే తేరుకుంటూ "బాగుంది. నేనేమో అక్కడ తనకోసం [illegible] ఎదురుచూస్తూ కూర్చు న్నాను." అంది నవ్వు తెచ్చిపెట్టుకుంటూ.

"అమ్మాయీ! బావ బొంబాయినుంచి వస్తున్నా నని టెలిగ్రాం వచ్చిందమ్మా."

లోపలికి వెళ్ళబోతున్న సుజాత ఆగిపోయింది.

"ఎప్పుడు?"

"ఇంతకితమే— యిదిగో— పోస్ట్— నేనే ఇంకా రమ్మని రాద్దామనుకుంటున్నాను." అంటూ టెలి గ్రాం కూతురుచేతి కిచ్చి వెనక్కి జారగిలబడుతూ "ఏమిటోనమ్మా! నిన్నే అయ్యచేతిలో పెట్టేస్తే— నాకు నిశ్చింత!" అన్నారు.

సుజాత నీరసంగా టెలిగ్రాం అందుకుంది.

"బావ ఎలాగూ వస్తాడు గనుక్కే— యిదేదో ఒకసారి కదిపి తేల్చెయ్యాలి. వారి కిష్టమైతే అభ్యంతరమేంలేదు—" మెల్లిగా అన్నారాయన.

ఆయన ఊహించుకున్నట్లు సుజాత రివ్వున వెనక్కు తిరగలేదు. నవ్వి దగ్గరగా రాలేదు. "నా పెళ్ళి అయిపోయి నే వెళ్ళిపోతే, తమ్ముడిని, మిమ్మల్ని చూసే దెవరు నాన్నగారూ! నా కిప్పుడేం తొందర?" అనలేదు. ఏదీ విననట్టు మెల్లగా లోపలికి వెళ్ళిపోయింది. ఏదో అయింది. ఇంత నిదానమేం! ఇంత మార్పే! కళ్ళజోడు తీసి తుడుచు కుంటూ కూతురు వెళ్ళినవైపే చూస్తూ కూర్చుండిపోయా రాయన.

గదిలోకి రాగానే చేతిలో టెలిగ్రాం టేబుల్ మీద గిరాటేసి ప్రక్కమీద కుప్పలా కూలిపోయింది. చాలాసేపటినుంచి నిగ్రహించుకుంటున్న ఏడుపు ఒక్కసారి కట్టలు తెంచుకుంది. రాజాకి తనంటే ఇంత నిర్లక్ష్యం అని కల్లో గూడా అనుకోలేదు. అయినా తనేమంది? ఆట పూర్తిగా మానుకో మన లేదుగా! ఆమాత్రం అర్థంచేసుకోలేనంత మూర్ఖు రాలా! అంటే - అంటే— అసలు అతని దృష్టిలో తనకి ఏమాత్రం విలువలేదు. అంతేగా! ఈ బావ గూడా యిప్పుడే రావాలి! ఖర్మ గాకపోతే— ఇదేదో పరీక్షలా ఉంది.

పోన్లే! రానీ— మంచిదే! మంచి సమయానికే వస్తున్నాడు. రాజాకి ఈర్ష్య కలిగించవచ్చు. నువ్వే గాదు నిన్ను గూడా నేను నిర్లక్ష్యంగా చూడగలను అని నిరూపించవచ్చు. కసిగా అనుకుంది.

సుజాతకి జేబు రుమాలు పారేసుకు వచ్చిన విష యమూ గుర్తుకు వచ్చింది. అతని దగ్గర ఏం పారేసుకు వచ్చింది తను? మనసా? సంతోషమా! లేక అదృష్టమా? ఏదైనా ఫర్వాలేదు. బావ సాయంతో మళ్ళీ పొందవచ్చు. ఓటమి ఒప్పుకోని సుజాత మనసు కసితో ఎదురుతిరిగింది.

* * *

బొంబాయినుంచి వస్తున్న బావగారిని రిసీవ్ చేసుకోవటానికి హడావుడిగా తయారవుతోంది సుజాత. ఇంతలో వాసు పరుగెత్తుకొచ్చి 'అక్కా! ఫోన్ వచ్చింది నీకు' అని ఎంత స్పీడ్‌గా వచ్చాడో అంత స్పీడ్‌గా వెళ్ళిపోయాడు. ఎవరు అని అడిగే అవకాశమే ఇవ్వలేదు వాడు. జుట్టుని మెలితిప్పి పైకి ముడేసుకుని కుడివైపు చెంప ప్రక్కగా పెద్ద గులాబిని పిన్నుతో గుచ్చుకోబోతున్న సుజాత ఆగి పువ్వు అలాగే పట్టుకుని ఫోన్ దగ్గరికి వచ్చింది.

"హలో!"

"హల్లో! సుజా!" అవతలనుంచి ఆత్రంగా వినిపించింది కంఠం.

సుజా అన్న పిలుపుని అంత అందంగా పిలవ గలిగిన మనిషి ఒక్కడే!

"సుజా! నేను రాజాని—"

"తెలుసు. ఏం కావాలి?"

"నీతో మాట్లాడాలి—"

ఫోన్ వైరీ సాగదీస్తూ నిలబడిపోయింది. అతను మాట్లాడుతున్నాడని కలిగిన ఆనందాన్ని— అవమానం, రోషం జంటగా మింగివేసి చంపేసాయి.

"సుజా! ఎక్కడైనా సరే! ఒక్క పది నిముషాలు—" ప్రాధేయపడుతున్నట్టు అడుగుతున్నాడు రాజా.

"ఏమ్మా! ఇంకా కాలేదూ? టైమయిపోతోంది హాల్లోంచి తండ్రి కేక వినిపించింది.

"ప్లీజ్. సుజా!—"

"మీ మామయ్యని క్షమార్పణ కోరుకోటానికి సిద్ధపడ్డట్టేనా?—"

"సుజా!" అతను ఆగిపోయాడు ఆ స్వరాన్ని బట్టే దాని కతడు సిద్ధంగా లేడని స్పష్టంగా తెలుస్తోంది.

ఇద్దరిమధ్యా నిశ్శబ్దం ఏర్పడింది.

"సరే! నాకు వీలుకాదు— అయినా మనిద్దరి మధ్యా మాట్లాడాల్సింది మాటుకు యింకేముంది?"

"సుజా!"

"మా బావ బొంబాయినుంచి వస్తున్నాడు. నేను రిసీవ్ చేసుకోటానికి వెడుతున్నాను నీకే మాత్రం బుద్ధున్నా అత నెందుకు వస్తున్నాడో గ్రహించగలుగుతావు"

సుజాత టపీమని రిసీవర్ పెట్టేసింది కాని! అలాగే కానాలి! ఇందులో ఒకొక్కత్తే కాదు. అతను గూడా బాధపడితీరాలి. ఇప్పుడుగాదు. రేపు ఆటలో ఓడిపోతే, అప్పుడు ఎనిశ్శాంతి ఆట కోసం తనని వదిలేసుకుని జీవితంలో గూడా ఓడ పోవాలి అప్పుడు తనకి తృప్తి రోషంతో ఎరుపెక్కి మెలిదిరిగిపోతున్న సుజాత రోజాకు కనీసం ఎదురైనా రాజా ఆటలో ఓడిపోవాలని, లేకపోతే ఆటకి ఆటంకం రావాలని కోరుకుంటోంది అద్దం దగ్గరకి తిరిగి వచ్చినప్పుడు పువ్వుకోసం చూసు కుంటే లేదు రాజా మాట్లాడుతున్న కోపంలో అందమైన పువ్వుని కాస్త నలిపి నాశనం చేసింది సుజాత కెందుకో యిది మంచి దృష్టాంతరంగా కన్పించలేదు

బొంబాయినుంచి వచ్చిన ప్లేనులో నుంచి దిగి వస్తున్న మాధవరావుని చూసి సుజాత విళ్ళు బారిపోయింది. ఎవరితను! బావే! రెండు సంవత్స రాల క్రితం తెల్లగా సోమాదిరి పొడుగుగా, దానికి తగిన లావుతో, నాజూకుగా ఉండే బావేనా ఈ మాధవ్! అతనికి యితనికి అసలు పోలికే లేదు. మనిషి మరింత తెలుపయాడు. పొడుక్కి మించిన లావు ఉండడంవల్ల గుండ్రంగా, అద్దంగా కన్పి స్తున్నాడు. మనిషిని చూస్తుంటే తెల్లగా పండిన జాంపండు గుర్తుకొస్తోంది.

"హల్లో! సుజా! నువ్వే! ఎంత మారి పోయావు!" అన్నాడు నవ్వుతూ.

నవ్వుతుంటే ఒళ్ళంతా కుదిపినట్టు కదులు తోంది.

"నువ్వు గూడా" అంది సుజాత! భగవాన్! ఈ మనిషితోనా జీవితాంతం గడపాల్సింది! ఎలా భరించడం! పోన్లే. అందంగా ఉన్న రాజా ఏం ఉద్ధ రించాడు. మనిషిలో శరీరం కంటే మనసుని గుర్తించటం మంచిదేమో! అందులో ముఖ్యంగా ఆడపిల్లలకి.

"నీకోసం 'ఏం తెచ్చానో చెప్పుకో—" పూరి స్తున్నట్టు అన్నాడు మాధవ్.

"ఏమిటది?"

"చెప్పుకో!"

"చెప్పాలా?" పరధ్యానగా అడిగింది. రాజా యీపాటికి ఏం చేస్తుండచ్చు!

"కాదు"

"నీసి- చీర—"

"ఉహూ"

"పుస్తకాలా?" ఓడిపోవటం యిష్టంలేక పూహించటానికి ప్రయత్నిస్తూ అంది.

"వూహూ. కాదు."

"మరింకేమిటి?" విసుగ్గా అడిగింది.

"ఓడిపోయావా?"

సుజాత ఓడిపోయా నన్నట్టు తలూపింది.

"స్వీట్సు"

"స్వీట్సా?"

"అవును బాంబేహల్వా అని బొంబాయిలో బాగా పేరున్న షాపులే! నీకోసం ప్రత్యేకంగా, తాజాగా ఆర్డర్ చేయించి తీసుకొచ్చాను"

సుజాతకి నవ్వాలో ఏడవాలో తెలియలేదు. "స్వీట్స్ మాకు దొరక్కపోతే గదా!" అంది నిరాశగా.

"అంత మంచివి దొరకవని తిన్న తర్వాత నువ్వే ఒప్పుకుంటావు"


సుజాత మాట్లాడలేదు. అదే రాజా అయితే? రాజాకి తనకి ఎన్ని విషయాల్లో కలిసిపోయింది! ఇంత ఆత్మీయుతని రాజా ఎలా తుంచిపారేయు గలిగాడు లేదు. లేదు. త్రుంచిపారేస్తే మళ్ళీ ఫోనెందుకు చేస్తాడు! ఎంతయినా తనంత నిర్ల క్ష్యంగా మాట్లాడకుండా ఉండాల్సింది. సుజాత కళ్ళలో నీళ్ళు తిరిగాయి. జరిగినదానికి అతను పశ్చాత్తాపపడుతున్నాడని ప్రత్యేకించి అతను స్వయంగా చెప్పాలా— తనమాత్రం అర్థం చేసుకోలేదూ! కాని—కాని— అంత నిర్లక్ష్యంగా మగవాడిని చేసుకుని ఏ ఆడదైనా సుఖపడగలదా!

మాధవ్ సమక్షంలో రాజాని మర్చిపోవాలి అను కున్న సుజాతకి అది అసంభవం కాగా, పైనుంచి ప్రతిక్షణం మాధవ్ మాటలకి, రూపానికి, చేతలకి రాజాని ప్రక్కన నిలబెట్టి మనసు నిశితంగా చూస్తుంటే రాజానే గెలుస్తున్నాడు. మాధవ్‌కి తిండిమీదున్న ధ్యాస దేనిమీదా లేదని వచ్చిన రెండు రోజుల్లోనే అర్థమైపోయింది. 'బావా! కొంచం తినటం తగ్గించుకోరాదూ! ఒళ్ళు మరీ పెరిగిపోతుం దేమో' అంటే, "పోనీ! నే నేమన్నా సినిమాల్లో వేషం వేయ బోతున్నానా! నా ఒళ్ళు నేను మోయలేనంత బాధ వచ్చినప్పుడు అప్పుడు చూస్తాను' అనేవాడు. బాధ పడుతూ అయినా శరీరం మోస్తాడు గాని తినటం మాని బాధపడడు అనుకుంది. మాధవ్‌కి రాజాకి శరీరాకృతిలో ఎంత వ్యత్యాసం.

మధ్యాహ్నం కొత్తనల్ల టాపీ వెంటపడ్డప్పుడు భయంతో మాధవ్ పరుగెత్తుంటే ఎంత భయం కరంగా ఉంది! అదే రాజా అయితే! రాజా ఎప్పుడు ఆడుతుంటాడు కాబట్టి సునాయాసంగా పరుగెత్త గలడు. అలా ప్రతిదానికి సుజాత శక్తి అంతా కూడదీసుకుని మాధవ్‌ని గురించి ఆలోచించాలని ప్రయత్నిస్తే మనసు ఎదురుతిరిగి రాజా దగ్గరికి పారిపోయేది. రాజాని మరిచిపోవాలంటే ఏం చెయ్యాలి! స్వెట్టర్ అల్లుకుంటూ కూర్చుని ఆలోచిస్తున్న సుజాత దగ్గరకి 'సుజా!' అంటూ మాధవ్ లోపలికి వచ్చాడు.

అతనికి ఒక చేతినిండా స్వీట్ పాకెట్స్ రెండో చేతిలో యాపిల్స్ ద్రాక్ష బుట్ట ఉంది.

"అబ్బ! బావా! నన్నా పేరుతో పిలవకు" అంది విసుగ్గా.



# ఓడిపోయాను!

[illegible] "[illegible] ఉంది. [illegible] తెలుసా ?"

"తెలియదు. [illegible]"

[illegible] అన్నారు.

"అబ్బా! [illegible]"

[illegible]

తాలచి [illegible] తెలుసుగా ఆలోచించి వెంటనే చిటికె వేస్తూ.

"ఆ ! కరక్ట్. బావంటి అంటూ నా కిష్టం. బావంటీ అని పిలుస్తాను" అన్నాడు.

"సరే—" ఏమనాలెత్తినా తిండిపై పు తిప్పే ఈ మనిషిని మార్చటం ఎలా !"

"పియుంత్రంతం పబ్లిక్ గార్డెన్‌కి పోదాం బావా!"


హమామ్ వల్ల హాయిగాను కాంతిగాను వుండండి

శుభ్రపరచు వల్లియు, శరీర కాంతి పెచ్చినవల్లియు హమాము సబ్బును ప్రతి దినమూ వాడండి. మంచి సువాసనగల, సమృద్ధియైన హమాము నురుగు మీ శరీరమును శుభ్రపరచుటయేగాక చులకన పరచును—మీకు మంచి తేజస్సునిచ్చునీ సబ్బును ప్రతి రోజూ వాడి చూడుడు—దాని సుగుణము మీరే తెలుసుకొనగలరు—హమామును వాడండి. (చాలా రోజులువచ్చే హమాము—ఎల్లప్పుడూ మెత్తబడకుండు హమాము టాయిలెట్ సబ్బు.)




టాటా
ఉత్పత్తి

అంత ప్రసంగం మానుకున్నా.

"ఓ. కె." అన్నాడు మాధవ్.

"చూడు! నీ బట్టల్లో మంచివి చూసి నే సెలెక్టు చేస్తాను. సరేనా!"

"మా అమ్మ నీకు ఉత్తరం రాసిందేమిటి?" అన్నాడు ముఖం అదోమాదిరిగా పెట్టి.

"లేదే? ఎందుకని—" ఆశ్చర్యంగా అడిగింది.

"నేనెప్పుడు యేబట్ట వేసుకోవాలో తనే సెలెక్టు చేస్తుంది. నాకేం తెలియదని మా అమ్మ ఉద్దేశ్యం. అందుకని—"

ఖర్మ! మనసులోనే నెత్తి బాదుకుంది సుజాత ఈ పెద్ద మనిషితో నా జీవితాంతం కష్ట సుఖాలను పంచుకునేది.

ఇంతలో వాసు 'అక్కా! సావిత్రమ్మగారు ఏమిటో పంపించారే' అంటూ లోపలికి వచ్చాడు. వాసువెంట వచ్చిన నౌకరు ఓ పళ్లెం సుజాత ముందు పెట్టాడు.

"అరికోడలుగా రొచ్చారంట! సారె" చెప్పి రంగడు వెళ్ళిపోయారు.

"ఏమిటివి? స్వీట్సులాగా ఉన్నాయ్" మాధవ్ పళ్లెంమీద కప్పిన పూలగుడ్డ తీసి చూసాడు.

"బావ" సుజాత వారించే లోపలే,

"అబ్బ! చలిమిడి! ఎంత బాగుంటుందో తెలుసా—"మాధవ్ పళ్లెంలో ఉన్నది తీసుకుని ఉండలుగాచేస మింగసాగాడు.

సుజాత పెద్ద పెద్ద కళ్లతో అతడివైపు చూస్తూ రాయిలా బిగుసుకుపోయింది.

* * *

సాయంత్రం మాధవ్‌ని మల్లెపువ్వులాంటి బట్టలు వేయించి పబ్లిక్ గార్డెనకి తీసుకెళ్లింది. మంచి ఒట్టలేకసుకుంటే, మాట్లాడకుండా ఉంటే దూరంనుంచి చూస్తే, మాధవ్ విగ్రహం బాగానే ఉంటుందని సుజాతకి తెలుసు. మాధవ్‌ని కావాలని అలా తీసుకెళ్లటంలో అసలు ఉద్దేశ్యం అక్కడెక్కడ ఉన్నా రాజా కన్పిస్తాడేమోనని! తనంటే ఏమాత్రం లెక్కలేదని, అసలు మర్చిపోయిందని రాజాకి గుర్తు చేసి అతనిలో ఈర్ష్యని రగిలించాలని సుజాత మనసులో మారుమూల చిన్న కోర్కె. సాయంత్రం పూట అలా షికారుగా ఆ ప్రాంతాలకి రాజా రావటమనే ఆశ మాధవ్‌ని వెంటబెట్టుకుని తీసుకెళ్లేలా పురికొల్పింది.

ఇద్దరూవచ్చి కూర్చున్న కొద్ది సేపటికే మాధవ్ దూరంగా కన్పిస్తున్న కేఫ్‌ని చూస్తూ "వెళ్ళి ఓ కప్పు కాఫీ తాగివద్దామా!" అన్నాడు.

"ఇంత క్రితమేగా టిఫిన్ తిని కాఫీ తాగి వచ్చాం" అంది సుజాత ట్రాన్సిస్టర్ తిప్పుతూ.

"ఇంత క్రిత మెక్కడ! మనం తీసుకున్నది నాలుగ్గంటలకి. ఇప్పుడు ఆరు కావస్తోంది" మాధవ్ ఆశ్చర్యంగా అన్నాడు.

"నీకావాలంటే వెళ్ళి తాగిరా! నేను రాను" కోపంగా అంది.

"బావ దీ! నీకు బొత్తిగా తిండంటే గిట్టదు. ఏదో స్లిమ్‌కి కాస్త అన్నం కొలుకుతావు అంతే— మానస్తున్నగా నేను అప్పి! లాభంలేదు. నువ్వు కాస్త లావు కావాలి."

"పోనీ నువ్వు సన్నబడకూడదూ!"

"ఇంతవరంటే సన్నంఉంటే ఏం బాగుంటుంది!"

మాధవ్ లేచి కేఫ్‌వైపు వెళ్లిపోయాడు. సుజాత ముఖంలో కలిపిన్న భావం ఒకటి తొంగి చూసింది. ఇలాంటి వాళ్ళని పెళ్లి చేసుకునేకంటే అసలు ఆ జన్మాంతం కన్యగా ఉండిపోవటం వెయ్యి రెట్లు సుఖం. ఒళ్లో పెట్టుకున్న ట్రాన్సిస్టర్ వింటున్న సుజాత చూపులు దూరంగా అక్కడక్కడా తిరుగుతున్న మనుష్యుల్ని పరీక్షగా చూస్తున్నాయి. రాజా ఏం చేస్తుంటాడో ఈ పాటికి! క్షణం తీరిక దొరికితే చాలు మనసు ఇది ఆలోచిస్తుంది. మళ్లీ అతను జ్ఞాపకం వస్తేనే మండిపడుతుంది. దూరంగా తిరుగుతున్న ఆ భార్యా భర్తల్లో అతనెవరో వెనకనుంచి చూస్తే రాజాలాగానే ఉన్నాడు. ఇద్దరూ ఏదో మాట్లాడుకుంటూ ప్రక్క ప్రక్కన నడుచుకుంటూ వెడుతున్నారు. మెల్లిగా చీకట్లు వ్యాపిస్తున్నాయి. గూళ్లకి చేరే పక్షుల కలకలం ఎక్కువైంది. దూరంగా నడుస్తున్న వాళ్లిద్దరూ అటునుంచి తిరిగి ఇటే వస్తున్నారు. అతనెవరో రాజాలానే ఉన్నాడు. తమాషా! ఈ ప్రపంచంలో మనిషిని పోలిన మనుష్యు లెంతమంది. అతని దగ్గరగా చూడాలని సుజాత లేచి నిలబడింది. అతను గూడా పరీక్షగా ఇటే చూస్తున్నట్టని పించిన సుజాత సిగ్గుపడి వంగి ట్రాన్సిస్టర్ అందుకుంది. తను రాజాని తప్ప పరాయి మగవాళ్ళని పరీక్షగా చూడటం ఇదే మొదటిసారి. అతను గబగబా సుజాతవైపు అడుగులు వేసాడు.

"సుజా!" అన్న అతను రాజా పోలిన మనిషి గాదు స్వయంగా రాజానే! హటాత్తుగా అతనే కన్పించటంతో ఏం మాట్లాడాలో తోచలేదు.

"ఎవరు?" కొద్దిగా వెనకబడిన ఆ అమ్మాయి రాజాని చేరుకుంటూ ఆదుర్దాగా అడిగింది.

క్షణంసేపు సుజాత చూపులు రాజాని, ఆ అమ్మాయిని మార్చి మార్చి చూసాయి.

"సుజా! నేనుచెప్పలేదూ! మామయ్య తీసేసాడని లేడీ స్పైనిస్ట్—" రాజా వాక్యం పూర్తిగాలేదు. సుజాత గిరుక్కున తిరిగి వెళ్ళి కారులో కూర్చుని స్టార్ట్ చేసింది. కారు ముందుకు వచ్చేస్తుంటే అరసెకనుసేపు కళ్లు తిప్పి వాళ్లవైపు చూసింది. రాజా నిలబడిపోయి ఉన్నాడు. ఆ అమ్మాయి ఏదో అడుగుతోంది. సుజాత హృదయం ఈర్ష్యతో భగ్గుమంది. ఏ ఆయుధం తీసుకుని రాజాని బాధ పెట్టాలనుకుందో అదే అనుకోకుండా ఎదురుతిరిగి తన మనసులో గుచ్చుకుంది. ఎంత దురదృష్టం

ఇంటికి వచ్చింతర్వాతగాని మాధవ్‌ని కేఫ్‌లో వదిలేసి వచ్చినట్టు గుర్తు రాలేదు సుజాతకి.

* * *

అనుకున్న రోజువచ్చింది. మొదటి ఆట మద్రాసులో మొదలైంది.

"విజయం యెవరికైనా ఒకటే! సరదాకోసం ఆడుతున్నాం అంతే. విజయం మాకు దొరికితే గర్విస్తాం. మీకు దొరికితే మిత్రులుగ సంతోషిస్తాం." అన్నాడు ఆస్ట్రేలియన్ కెప్టెన్.

"చూసావా ఆమాటల ధోరణి గెలుపెలాగూ మాదే! అన్నట్టుంది" అన్నారెవరో.

"ఎంత గర్వం!" ఇంకెవరో అన్నారు.

"అది గర్వంకాదు. స్వశక్తిమీద నమ్మకం. ధీమా! అంది" ఒకళ్లు బలపరిచారు.

"పిళ్ల మొహం మనవాళ్లేం ఆడ్తారు వాళ్లతో. వాళ్లకెంత ప్రాక్టీసు!"

"మన వాళ్లంత! పులితో పిల్లి తలబడ్డట్టు!" ఇంకోతను జ్యోతిష్యం చెప్పాడు

"చూద్దాంగ! ఈసారి మన టీమ్‌లో ఉద్దండులున్నారు" ఒకతను ఆశ కనబరిచాడు.

ప్రతిచోట తను కనుగుణ్యంగాపడే టాస్ యీరోజు వ్యతిరేకంగా పడటంతో ఆస్ట్రేలియన్ కెప్టెన్ ఉలిక్కిపడ్డాడు.

33 వ పేజీ చూడండి



'అదికాదు, ప్రతికుర్రాడూ దానినో ట్సే అడుగుతాడు! అందులో వున్న స్పెషాల్టీ ఏమిటో చూద్దామని... నువ్వివ్వాలేవని కాదు!

"బౌలింగ్ మారిస్తే" అన్నాడు రాజా నిశ్చలంగా గొప్పగా భుజాలెగరేసి.

ఆట మొదలైంది. మొదట వచ్చిన వాళ్ళిద్దరూ ఎక్కువ స్కోర్ చెయ్యకుండానే వెంటవెంటనే ఔట్ అయిపోయినారు.

"చూశావా! నేను చెప్పలా! ఎలా ఎగిరి పోతున్నారో వికెట్లు." అన్నాడు పక్షపాతి.

"ఆగాగు. అసలైన వాళ్ళంతా ముందే ఉన్నారు. అడుగో కెప్టెన్ రాజా వస్తున్నాడు" అన్నాడు. ఆశావాది నిరసంగా నాలుగో బాట్స్‌మాన్‌గా రాజా వచ్చాడు. నిన్నెగరగొట్టటం ఎంత సేపులే అన్నట్టు చూసారు ఎదుటివాళ్ళు

రాజావచ్చిన ప్రతి బాల్‌ని ఒరుగ్గా ఎదుర్కొంటున్నాడు. నెమ్మదిగా స్కోర్ పెరగటం మొదలు పెట్టింది. అవతలవాళ్ళు మొహాలు చూసుకున్నారు ఆస్ట్రేలియన్ కెప్టెన్ బౌలింగ్‌చేసే అతనికి కను గీటి సైగ చేశాడు.

బౌలింగ్ చేసే అతను ఈసారి తెలివిగా ఎవరూ ఊహించని విధంగా బాల్ విసిరాడు. చూసే వాళ్ళు రాజా బౌల్డ్ఔట్ అయ్యాడనే అనుకున్నారు. కాని ఏమాత్రం తొణకని రాజా దీనికోసమే సరిగ్గా ఎదురు చూస్తున్నట్టు చాలాగ్గా కొట్టేశాడు బంతిని. బాల్‌వెళ్ళి బౌండరీలైన్ దాటిపడింది. అంపైర్ సిక్స్ రన్స్ డిక్లేర్ చేసేశాడు.

జనంలో ఒక్కసారి ఈలలు, కేకలు లేచినాయి. చప్పట్లు మిన్నుముట్టాయి. బౌలింగ్ చేసే అతను ఎన్నిసార్లు బాల్ విసిరేపద్ధతిని మార్చినా లాభంలేకపోయింది బౌలర్స్ మారుతున్నారు రాజా స్కోర్ పెరుగుతూనే ఉంది. రాజా రన్స్ తీసినప్పుడల్లా, స్కోర్ పెరిగినకొద్దీ జనంలో కోలాహలం ఎక్కువ సాగింది.

* * *

గదిలో కూర్చుని పూసల బాగ్ అల్లుకుంటున్న సుజాతకి హాల్లోంచి వినిపిస్తున్న రేడియో కామెంటరీ ఇష్టంలేకపోయినా వింటూనే ఉంది. రేడియో చుట్టూ వాసూ, పదిమంది స్నేహితులు పోగయి కూర్చుని ఉన్నారు ఉన్నట్టుండి రేడియోలో పెద్ద గోల, చప్పట్లు, వాటిమధ్య తారస్థాయిలో అరుస్తున్న కామెంటరీ, దాంతో ఒక్కసారి వాసూ, వాళ్ళంతా ఓ ఓ అంటూ చప్పట్లుకొట్టి పెద్దగా అరవటం వినిపించింది.

"ఏమిట్రా అది ఏమైంది రాజా ఔట్ అయ్యాడా!" సుజాత హాల్లోకి పరుగెత్తుకొచ్చింది

"ఔట్ అయ్యాడా! ఛీ! అపశకునం" వాసు స్నేహితుడు వినలేనట్టు చెవులు మూసుకున్నాడు.

"అక్కా, అక్కా రాజా [illegible] సెంచరీ చేశాడు" వాసు డాన్స్ చేస్తున్నాడు.

"నీ మొహం అప్పుడే ఏమైంది. అంతమ్ముడి ఆ శూరత్వానికి అరవకుండా వినకపోయారంటే రేడియో కట్టేస్తాను జాగ్రత్త. ఏం గోల మీరు." సుజాత గదిలోకి తిరిగి వస్తుంటే వెనకనుంచి వాసు స్నేహితుడు రహస్యంగా "మీ అక్కకి క్రికెట్ అంటే ఇష్టంలేదా?" అన్నాడు.

"ఇష్టంలేదా! అసలు ఆ రాజా మా అక్కకి ప్రాణ స్నేహితుడు" వాసు సగర్వంగా చెప్పుకున్నాడు

గదిలోకి వచ్చి కూర్చున్న సుజాతకి ఏడుపొచ్చి

# ఓడిపోయాను!

19 వ పేజీ తరువాయి

నంత పనైంది. కళ్ళముందు కదిలిస్తున్న ఆకుపచ్చ, పింక్, గులాబీ, ఎరుపురంగు పూసల సంచీ రాజా మొహం విజయగర్వంతో నవ్వుతూ తనని వెక్కిరించినట్టుంది. అప్పుడే ఏమైంది? ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆటగాళ్ళు 'ఆస్ట్రేలియన్స్'. వాళ్ళ చేతుల్లో గెలవటం అంటే మాటలా? ఇండియన్స్‌కి ఉత్సాహం యివ్వటానికి వాళ్ళలా తేలికగా ఆడుతున్నారేమో!

మూడు రోజులు యిట్టే గడిచిపోయినాయి. ఎవరు నోటవిన్నా దీన్ని గురించే. ఏ పేపర్లో చూసినా ఈ గోలే. పైనుంచి సుజాతకి రాజాకి మధ్యగల ఆత్మీయతని గుర్తించిన కొందరు దగ్గరి స్నేహితులు కంగ్రాచ్యులేషన్స్ చెప్తూ ఫోన్‌కాల్స్. ఎటువైపు చూసినా రాజానే. సుజాతకి వెర్రెత్తిపోతోంది.

ఆఖరిరోజు అయిపోయింది. రాజా పంతం నెగ్గించుకున్నాడు. గెలుపు ఇండియాకే లభించింది

రేడియో చుట్టూ మూగిన వాసు, స్నేహితులు ఆనందం పట్టలేక చేతులు కలుపుకుని గ్రూప్‌డాన్స్ మొదలు పెట్టారు. వాళ్ళ కేకలతో హాలంతా అదిరిపోతోంది.

సుజాత గబగబా లేచివచ్చి వాసు వీపుమీద ఒకటి చరిచి "బుద్ధిలేదూ! తల నొప్పితో చస్తుంటే ఏమిటీ గోల?" అని అరిచింది అనుకోకుండా కలిగిన ఈ అవమానానికి వాసూ బిత్తరపోయాడు. వాసు స్నేహితులు భయపడి దూరంగా పారిపోయి నిలబడ్డారు.

"చెబుతున్నా రేడియో పెట్టావంటే చేతులు విరక్కొడ్తా!" సుజాత రేడియో ప్లగ్ ఊడపీకి తీసుకెళ్ళి తన గదిలో పెట్టుకుని తలుపులు భళ్ళున మూసుకుంది.

గెలిచాడు! గెలిచాడు! గెలిస్తే కళ్ళింకా నెత్తి'కెక్కుతాయి — అసలేం లేకపోతేనే తన మాట ఖాతరు చేయలేదు. ఇప్పుడు దసలు కంటికి కనిపిస్తుందా! ఊహల్లో నిలుస్తుందా— పట్టరాని కోపంతో ఒళ్ళు మండిపోతున్నా— మనసులో ఎక్కడో మౌనంగా 'సన్నే! గెలిచాడు. తనన్న మాటలు నిజంగాలేదు— అంతేచాలు' అన్పించి తృప్తి కలగ సాగింది.

మాచ్ బొంబాయిలో మొదలైంది. మద్రాసులో దెబ్బతిన్న ఆస్ట్రేలియన్స్ ఒకళ్ళని ఒకళ్ళు జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకుని ఆడాలన్నట్టు హెచ్చరించుకున్నారు. వళ్ళు పట్టుదలచూపి అంతా ఈసారి ఇండియా ఓడిపోక తప్పదు అనుకున్నారు. ఇండియన్ టీమ్, ఆస్ట్రేలియా టీమ్‌కి ఏమాత్రం తీసిపోవటంలేదు. రాజా మెరుపులా ఆడుతున్నాడు. అతని ఆప్యాయతతో గూడిన హెచ్చరికలు, ఆ ఆడే తీరు జట్టులో మిగతా వాళ్ళకి ధైర్యాన్ని కలిగింప చేసి ఉత్సాహాన్నిస్తున్నాయి. అందరూ ఇక్కడ గూడా గెలిచి తీరాలని పట్టుదలగా ఆడుతున్నారు.

బొంబాయిలో గూడా ఆట మొదలై మూడు రోజులు గడిచిపోయినాయి. రెండు దేశాల మధ్య పోటీ చాలా తీవ్రంగా ఉంది. ఏ ఇంట్లో చూసినా రేడియోలోంచి కామెంటరీ బిగ్గరగా ఫుల్ వాల్యూమ్‌లో వినిపిస్తోంది. సుజాత వద్దనుకుంటూనే రేడియో వింటోంది. వినకుండా ఉండలేకపోతోంది ఈ పేరు ప్రతిష్ఠలతో రాజా తనకి మరింత దూరమైపోయినట్టుగా ఉంది. కళ్ళముందు మాటిమాటికీ ఆ రోజు తనని అర్థం చేసుకో అన్నట్టు వ్యథాపూరితమైన కళ్ళతో వాదిస్తున్న రాజా మొహమే కన్పిస్తోంది. ఆరోజు తన కెందుకంత ఆవేశం వచ్చింది. ఒకమాట అంటే దాని కిక తిరుగు లేదని రాజా వ్యక్తిత్వం గురించి తనెలా మర్చిపోయింది. సుజాత ఆలోచిస్తుండగానే 'పోస్ట్!' అంటూ పోస్ట్‌మాన్ ఉత్తరం గిరాటేసి వెళ్ళాడు సుజాత లేచివెళ్ళి ఉత్తరం తీసుకుని చూసింది. కవరుపైన ఆ దస్తూరి చూస్తుండగానే గుండెల,



"అయ్యా, డాక్టర్ గారూ! వీరికి ఇంగిలీషు వైద్యం, తెలుగు వైద్యం, రెండూ వద్దుట! హిందీ వైద్యం కావాలిట! మీకు వచ్చునా?..."

# ఓడిపోయాను!

[illegible] ఇరవై రోజుల ఈ గంద్రగోళంలో తనకి ఉత్తరం వ్రాయటానికి రాజాకి తీరిక ఎక్కడ దొరికింది. ఉప్పొంగిన హృదయంతో సంతోషంతో వణుకుతున్న చేతుల్తో కవరు చించింది.

సుజా!

నేను కావాలని హైదరాబాద్‌మీదనుంచి బొంబాయి వెడుతున్నాను. రేపు సాయంత్రం ఏరోడ్రోమ్‌లో కొద్దిసేపు ప్లేన్ ఆగుతుంది. ఆ కొద్ది సేపటిలో నువ్వు కన్పించు. సుజా! ఆనాటి నీ మోహం నన్ను పిచ్చివాడిని చేస్తోంది. ప్లీజ్. తప్పకుండా వస్తావుగదూ!

పి, రాజా.

పి. యస్. ఒకవేళ నువ్వు రాకపోయినట్టయితే నన్ను మన్నించలేదని ఎప్పటికీ మన్నించననే అనుకుంటాను.

సుజాత హృదయంమీద ఎవరో సుత్తితో మోది పెట్టి నొక్కినట్టయింది. తారీఖు చూసింది. ఐదారు రోజులక్రింద అందవలసిన ఉత్తరం అది. హాస్టల్‌వాళ్ల ధర్మమా అని ఇప్పుడు అందింది. ఇలా ఎంతమంది రోజూ అపార్థాలకి గురి అవుతున్నారు! తనవే ఉత్తరం అందలేదంటే రాజా నమ్ముతాడా! సుజాతకి నీరసం వచ్చేసింది.

అఖరిరోజు ఉభయ దేశాలమధ్య స్కోరులో పెద్ద వ్యత్యాసంలేదు. ఆస్ట్రేలియన్స్ ప్రాణాలకి తెగించినట్టు ఆడుతున్నారు. ఇండియన్ టీమ్ గూడా అలాగే ఉంది. ఎవరు గెలుస్తారో చెప్పటం కష్టంగా ఉంది. క్షణాలు దొర్లుతున్నకొద్దీ ఎదురుగుండా కూర్చుని చూస్తున్నవాళ్లు పరోక్షంగా కూర్చుని వింటున్నవాళ్లు వూపిరి బిగబట్టుకుని ఎదురు చూస్తున్నారు.

సుజాత నరాలన్నీ బిగబట్టుకుని రేడియోలో విన్పిస్తున్న కామెంటరీ వింటోంది. భగవాన్! ఈ అఖరిక్షణాల్లో రాజా—రాజా ఓడిపోగూడదు. గెలవాలి. గెలిచి తీరాలి. హిందూదేశానికి గర్వకారణం కావాలి.

వాసు, స్నేహితులు రెప్పవేయకుండా, వూపిరి పీలుస్తే ఆగి పోతుందేమో నన్నంత భయంగా కూర్చుని వింటున్నారు.

ఉన్నట్టుండి పెద్దగోల— కేకలు— అరపులు కామెంటరీ విన్పించటం మానేసింది.

“యేమిట్రా యేమైంది? వాళ్లు గెలిచేసారా?” సుజాత తమ్ముడిని ఆదుర్దాగా అడిగింది.

“లేదు. లేదు. రాజా కాలు స్లిప్పయి పడ్డాట్ట!” వాసు రేడియోని కౌగలించుకుని వింటున్నాడు.

క్రమేపి రేడియోలో గోల తగ్గి కామెంటరీ విన్పించసాగింది. అంతవరకూ వుత్సాహంగా అరుస్తూ చెప్తున్న అతని స్వరం విషాదంగా మారిపోయింది. “రాజా బౌండరీదాటబోతున్న బాల్‌ని యెగిరి పట్టుకుని అవతలి కెప్టెన్‌ని అవుట్ చేసాడు. కాని నేలమీద పడిపోయాడు. బలంగా దెబ్బలు తగిలాయి. క్రింద పడకముందు బాల్ ప్రక్కనున్న అతనికి మెరుపులా చురుగ్గా అందివ్వకపోతే కెప్టెన్ అవుట్ అయేవాడు కాడు. అవతల టీమ్‌లో అనర్హైన మనిషి ఔట్ అయాడు. రాజాకి బలంగా దెబ్బలు తగిలినట్టున్నాయి. చుట్టు అందరూ గుమిగూడారు. డాక్టర్ పరుగెత్తు కొచ్చాడు. ఆడిటోరియమ్‌లో వున్న జనాన్ని రాజా దగ్గరకి వెళ్లనివ్వకుండా ఆపటానికి పోలీసులు చాలా కష్టపడుతున్నారు—”

మళ్లీ కామెంటరీ ఆగిపోయింది. పెద్ద గోల. కేకలు— అంతా గొడవగా ఉంది.

కూర్చున్న చోటునుంచి హఠాత్తుగా లేచి నిలబడిన సుజాత మెల్లిగా మళ్లీ కుర్చీలో వాలిపోయింది. ‘ఏమిటిది? ఆఖరి క్షణంలో ఎందుకిలా అయింది— దెబ్బలు తగిలాయా! భగవాన్!”

“రాజాని బైటకి తీసుకెళ్ళిపోయారు. ఇక మిగిలింది మనకి కొద్ది టైమ్. మనవాళ్లు జాగ్రత్తగా ఆడితే గెలిచే సూచనలున్నాయి” మళ్లీ విన్పిస్తోంది కామెంటరీ.

రేడియో వదిలి పెట్టేసి వాసు హఠాత్తుగా లేచివచ్చి గుప్పిళ్లు బిగించి అక్కగారిమీదపడి “నీ దిష్టే కొట్టింది. నీ ఏడుపే, నీ శనే— అందుకే— అందుకే— పడిపోయాడు” అని కొట్టటం ప్రారంభించాడు.

“నేనేం చేసాన్రా?” ఈ లోకంలోకివస్తూ అంది సుజాత.

భార్య : ఏమండీ మన పొరుగింటావిడ కట్టుకున్న చీర చాలా బాగుంది కదండీ!

భర్త : ఆవిడ భర్తకి అత్తగారిచ్చిన కట్నం కూడా చాలా బాగుందట!

శాంసన్ (సిమ్లా)

“ఏం చేయలేదూ? పోటీపోతాడని వెధవ జ్యోతిష్యం చెప్పలేదూ?”

“అన్రా నామా! అను. నా మనసులో బాధ నీకేం తెలుస్తుంది?” కళ్ల నీళ్లతో అక్కడనుంచి లేచి వెళ్ళిపోయింది. గేమ్ డ్రా అయింది.

మర్నాడు పేపర్లనిండా పెద్ద పెద్ద అక్షరాలతో రాజాని గురించి పొగడ్తలు, అతని ఫోటోలు రాజా కాలుకి తగిలిన గాయం అదృష్టవశాత్తు అంత బలమైనదికాదు. కాని నాలుగు రోజుల వరకూ బెడ్‌మీదనుంచి లేవలేదు. ఆపైన ప్లేన్‌లో హైద్రాబాద్‌వచ్చేస్తాడు. హైద్రాబాద హాస్పిటల్లో కనీసం ఒక 15, 20 రోజులైనా ఉండాలి.

సుజాత రాజా హైద్రాబాద్ వచ్చే రోజు కోసం క్షణం యుగాలా లెక్క పెడ్తోంది. చివరికి ఆ రోజు రానే వచ్చింది.

క్రికెట్‌బోర్డు ఆఫీసుకి ఫోన్ చేస్తే రాజా ఆరోగ్యం ఫర్వాలేదని కొద్దిరోజులు విశ్రాంతి తీసుకుంటే నయం అవుతుందని హాస్పిటల్లో చేర్చారని చెప్పారు.

* * *

సుజాత హాస్పిటల్ చేరుకునేసరికి “ఇప్పుడు చూడటానికి వీల్లేదు. విజిటింగ్ అవర్స్ సాయంత్రం” అన్నారు హాస్పిటల్ వాళ్లు. నిరాశ చెందిన సుజాత వెనక్కు తిరిగి ఇంటి కెళ్లటానికి ఇష్టపడలేదు. ఇంటికివెళ్లి మళ్లీ సాయంత్రం రావాలంటే వీలుపడక పోవచ్చు. తండ్రి ఇలాగని ఏమాత్రం పసిగట్టినా ఇంట్లోంచి అడుగు పెట్టనివ్వడు. అందుకని ఈ నాలుగైదు గంటలు ఇక్కడే ఎక్కడైనా గడిపెయ్యాలనుకుంది. హాస్పిటల్‌కి కొద్ది దూరంలోనే ఒక స్నేహితురాలుండేది. సుజాత ఆ ఇల్లు వెతుక్కుంటూ వెళ్లేసరికి వాళ్లింట్లో లేరు. తలుపు తాళం వేసి వుంది. అక్కడినుంచి సరాసరి పబ్లిక్ గార్డెన్‌కి వచ్చేసి హెల్త్ మ్యూజియం చూస్తూ, అక్కడ ఇక్కడా తిరుగుతూ యెలాగో కాలం గడిపింది.

బస్సు దొరికి సుజాత మళ్లీ హాస్పిటల్ చేరుకునేసరికి రాజా గదిముందు హాల్లో పెద్ద క్యూ ఉంది.

“అలా కూర్చోండి. వరస ప్రకారం పిలుస్తాం” అంది ఓ లావుపాటి నర్సు. కొత్నేరు చాంతాడులా వున్న ఆ క్యూని చూసేసరికి సుజాతకి నీరసం వచ్చేసింది. అవును. తనకి శాస్తి జరగాల్సిందే! అసలు రాజాకి తనకి మధ్య ఈ దూరాన్ని సృష్టించమకుండేవరు! ఇక్కడ అనేక రకాలవాళ్లు ఆత్రంగా కూర్చుని ఒక్కసారి అతన్ని చూస్తేచాలని ఎదురు చూస్తున్నారు. తను లోపలికివెళ్తే రాజా అసలు మొహం చూస్తాడా? ఒకవేళ ఎవరో అనుకుని పొరపాటున చూసిన వెంటనే మొహం తిప్పేసుకుంటే? తనేం చేయాలి? వూరికేనే కళ్లలో నీళ్లు తిరుగుతాయి. అందులో రాజా నిర్లక్ష్యంగా చూస్తే—కఠినంగా మాట్లాడుతుంటే భరించటానికి ఎంత శక్తి కావాలి! పోనీ—అంత నెంత అసహ్యంగానైనా మాట్లాడని! ఒక్కసారి చూసి ‘ప్రపంచంలో నాకంటే నీ క్షేమం ఎక్కువ కోరే వాళ్ళు ఎవరూ లేరని’ చెప్పి వచ్చేస్తుంది.

పరధ్యానంగా ఆలోచిస్తున్న సుజాతకి లోపలి నుంచి ఖరీదైన నైలాన్ బట్టల్లో తెల్లగా మల్లె పుష్పంలా, నాజూకుగా వున్న అమ్మాయి బైటకి రావటం కన్పించింది. అందరి కళ్లూ తనమీదనే ఉన్నాయని గ్రహించిన ఆ అమ్మాయి మరింత వయ్యారం ఒలకబోస్తూ నడిచి వెళ్లిపోయింది.

“ఎవరా అమ్మాయి?” ఎవరో కుతూహలంగా అడిగారు.

“ఆ అమ్మాయే తెలియదూ? అతని కాబోయే భార్య. మిస్ బలరామ్ జాగీర్దారిగారి ఏకైక పుత్రిక.

“ఓహో! అలాగ! నాకు తెలియదు”

“ఈమధ్యనే పరిచయం అయింది ఇద్దరికీ. త్వరలోనే పెళ్ళి లవబోతోందని విన్నాను”

కొరడాతో ఛళ్లున కొట్టినట్టు ఉలిక్కిపడింది. ఆ అమ్మాయిని సరిగ్గా చూద్దాం అనుకునేలోపలే వెళ్ళిపోయింది. రజాకి, ఈ అమ్మాయికి పరిచయం అయిందెప్పుడు? అంటే— అంటే రెండు సంవత్సరాలనుంచి ప్రాణానికి ప్రాణంగా మసలిన సుజాత ఈ ఒక్క చిన్న సంఘటనతో దూరమైపోయినట్టేనా!

ఈర్ష్యతో, అవమానంతో సుజాత హృదయం

[illegible] క్రింద [illegible]
పోయింది. ఏమైనా—ఒక్కసారి. ఆఖరిసారి చూసి వెళ్ళిపోతుంది.

ఇంకో అరగంట ఆగిపోతే తనకి ఛాన్సు వస్తుందేమోనని ఆశతో కొన్ని క్షణాలు లెక్క పెట్టుకుంటూ ఎదురు చూస్తుండగా, లోపలికి వెళ్ళిన నర్సు బైటకివచ్చి 'ఇక అతను ఎవర్నీ చూడనంటున్నాడు. టైమయిపోయింది వెళ్ళండి' అంది.

సుజాతకి ఏడుపొచ్చినంత పనైంది. మిగిలిన వాళ్ళంతా వెళ్ళినాలేక వెళ్ళిపోసాగారు. లేచి నిలబడిన సుజాత నర్సు దగ్గరకివచ్చి 'నర్సు ఒక్క పది నిమిషాలు—ప్లీజ్' అంది.

"వీల్లేదు. అతను నిన్నటికే చాలా నీరసపడి పోయాడు" ఖచ్చితంగా తెలిపినట్టు చెప్పింది.

'పోనీ ఒక్క అయిదు నిమిషాలు. ఉదయం నుంచి నేనిక్కడే ఉన్నాను.'

"ఎవరుండమన్నారు నిన్ను? వీల్లేదని చెప్పటంలా? అంతగా కావాలనివుంటే రేపు అందరికంటే ముందొచ్చి కూర్చో—' అనేసి నర్సు మరో మాటకి అవకాశం ఇవ్వకుండా వెళ్ళిపోయింది.

ఏంచెయ్యాలో తోచలేదు. ఉసూరుమంటూ వెళ్ళిపోవటానికే నిశ్చయించుకుని ముందుకు అడుగులు వేసింది. ఇంతసేపు అవస్థపడి చూడకుండా వెళ్ళటమా? ఉహూ. అతన్ని చూడందే ఇంటికి వెళ్ళను. వెళ్ళలేదు. వెళ్ళినా నిద్రపట్టదు ఏ [illegible]త్తుగా గట్టిగా నిశ్చయించుకున్న సుజాత గిరుక్కున వెనక్కి తిరిగింది. హాల్లో ఎవరూ లేరు. గబగబా లోపలికి వెళ్ళింది. లోపల కారిడార్లో మళ్ళీ ఆగిపోయింది రెండు వైపులా వరసన కనిపిస్తున్న ఈ గదుల్లో రాజా గది ఏది?

ఇంతలో చేతిలో థర్మామీటర్తో అటే వస్తున్న ఇంకో నర్సు నవ్వుతూ "ఎవరు కావాలి?" అంది.

"అదే. అతను— దెబ్బలు తగిలేదూ?"

"క్రికెట్ ప్లేయరేనా?—"

అవునన్నట్టు చప్పున తలూపింది.

"నేనప్పుడే అనుకున్నాను. అదుగో ఆ చివరి గది. వెళ్ళండి. మీ కాలేజి విద్యార్థినులంతా అతని కోసం కలవరించి పోతున్నట్టున్నారే. అదృష్టవంతుడు మొత్తానికి—" అని నవ్వుతూ వెళ్ళిపోయింది.

ఒకసారి గట్టిగా ఊపిరి పీల్చుకున్న సుజాత నర్సు చూపించిన గదివైపు నడిచింది. నడుస్తున్నంతసేపు ఏమూలనుంచి ఆ లావటి నర్సు వచ్చి పడుతుందోనని భయం గుండెల్లో పీకుతూనే ఉంది

తడబడుతున్న అడుగులతో గుమ్మంలోకి వచ్చి ఆగిపోయింది. గదిలో మంచంమీద ఎత్తుగా పెట్టిన దిండ్లని ఆనుకుని, కళ్ళు మూసుకుని వెనక్కి చేరగిలబడి కూర్చున్నాడు రాజా. అతన్ని చూడగానే గుండెలు వేగంగా కొట్టుకోసాగినాయి. కళ్ళు మూసుకునివున్న అతను ఏదో ఆలోచిస్తున్నట్టు ఉన్నాడు. నుదుటిమీద శిలువ ఆకారంలో ప్లాస్టర్ ఉంది. ఎడమ చేతికి వేలి దగ్గర బాండేజీ ఉంది. రక్తం లేనట్టు, మొహం తెల్లగా పాలిపోయి ఉంది. ఎప్పుడూ సన్నగా నిగనిగలాడే గడ్డం మాసిపోయి గరుకు తేలినట్టు దూరానికి కూడా స్పష్టంగా తెలుస్తోంది. ఆ పరిస్థితుల్లో అతను మంచంమీద నిస్సహాయంగా కూర్చుండిపోయిన

[illegible]
నిలువెల్లా లాడిపోయింది.

దీర్ఘాలోచనలో మునిగిపోయినట్టున్న అతను ఒకసారి నిట్టూర్చి 'నర్స్—' అంటూ ఏదో చెప్పటానికి కళ్ళు తెరచిన వాడల్లా గుమ్మంలో కనబడిన సుజాతవైపు తెల్లబోయి చూస్తూండిపోయాడు. సుజాతకి నోట్లోంచి మాట పెగల్లేదు. అడుగు ముందుకి పడలేదు. స్థాణువులా నిలబడిపోయింది.

"సుజా!" అస్పష్టంగా తనలో తను అనుకుంటున్నట్టు అన్నాడు. అతన్ని చూస్తుంటే తను చూస్తున్నది కలా నిజమా అనుకుంటున్నట్టున్నాడు.

"సుజా! లేవబోయి కాలు గుర్తుకు రావటంతో ఆగి, సందేహంగా చేయి జాచాడు. అంతే! ఇంతవరకూ తటపటాయిస్తూ, భావాల్ని లొంగ తీసుకోటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్న సుజాత ఒక్క పరుగులోవచ్చి అతని ప్రక్కన వాలిపోయి అతని చేతిని తన రెండు చేతుల్లోకి తీసుకుని వెంటనే అందులో మొహం దాచేసుకుంది.

"సుజా! నిజంగా నువ్వేనా?—" నీరసంగా అడిగాడు.

"నేనే—నేనే" హఠాత్తుగా దుఃఖం ముంచుకొచ్చేసింది.

"నన్ను క్షమించండి?" అంది.

"ఎందుకు—ఎందుకెందుకు—నేనే—" అతని కంఠం గూడా జీరపోయింది "ఛీ! లేచి సరిగ్గా కూర్చో" అన్నాడు.

సుజాత లేవాలని ప్రయత్నంచేసినా లేవలేక పోయింది.

"లే సుజాతా! నువ్వలా ఒరిగిపోతే రెండు చేతుల్తోనూ లేవదీసి దగ్గరికి లాక్కోవాలనిపిస్తోంది నాకు. అసలే నా మనసు నా వశంలో లేదు.'

సుజాత మాట్లాడలేదు. అతను చెప్పటం లేకే— ఆ పని ఎందుకు చెయ్యడు?

[illegible]
సుజాత మరుక్షణం తలెత్తి నీళ్ళు నిండిన కళ్ళతో "ఏం? ఎందుకు బాగుండదు? ఇప్పుడు మీ పరువు ప్రతిష్ఠలు అడ్డొస్తాయిగదూ! మీ అభిమానులు ఆప్తులు చూస్తే అపార్థం చేసుకుంటారని భయం కదూ! అంతేనా? మీరేం భయపడకండి. పాపం పూర్వపు సుజాతలా మీమీద అధికారాన్ని చూపించుకోటానికి రాలేదు" అంది.

క్షణంసేపు సుజాత కళ్ళలోకి లోతుగా చూసిన రాజా. క్రమేపి అతని మొహం కఠినంగా మారి పోతుండగా "ఆ సంగతి నాకు తెలుసు. నువ్వు చెప్పక్కర్లేదు" అన్నాడు.

"నాకూ తెలుసు. ఇప్పుడెక్కడ చూసినా మీ పేరే. ఎవరి నోటం విన్నా మిమ్మల్ని గురించే. ఇప్పుడు మీకున్న ఆప్తుల్లో సుజాత ఏమూలం?" సుజాతకి కూడా రోషం వచ్చేసింది. "పాపం రాజా అంటే పూర్వం పేరు లేనప్పుడు వాళ్ళంతా ఎక్కడున్నారో! అప్పుడు వ్యక్తిత్వం గుర్తించటానికి సుజాతతప్ప ఎవరూ లేకపోయారు. ఇప్పుడెక్కడ— హైద్రాబాదులోవున్న ఆడపిల్లలంతా"

"మీ మొహం!" మొహం తిప్పుకుంటూ అన్నాడు.

"అవును మరి నా మొహమే! జాగీర్దారుల అమ్మాయిలతో స్నేహం కలిసినప్పుడు—"

వెంటనే ఇటు తిరిగిన రాజా సుజాత రెక్క పట్టుకుని విసురుగా దగ్గరికి లాక్కుంటూ "ముందిది చెప్పు—మీ బావతో నీ పెళ్ళి స్థిరపడలేదా?" అన్నాడు కోపంగా.

సుజాత మౌనంగా అతని కళ్ళలోకి చూస్తూండి పోయింది.

"చెప్పు. సమాధానం చెప్పవేం?"

సమాధానం రాలేదు

సుజాత రెక్క వదిలేస్తూ, "నాకు తెలుసు.




"నిన్ను మర్చిపోతానుటయ్యా ! — అఁ ... ఇందాక నీ పేరేవిటో చెప్పావ్ ?"

[illegible]
దెబ్బలు తగిలాయని చూసి నా మొహంమీద నవ్వుపోయిన తరువాత—"

సుజాత మాట్లాడకుండా అతని చేతిని జారిపోనివ్వకుండా గట్టిగా పట్టుకుని ఎదుట అందులో మొహం దాచేసుకుంది.

"సుజాతా, నువ్వెంత తెలివిగా ఆలోచించావో నాకు తెలుసు. ఇంత ఎలా మార్చుకో గలిగావో నా కర్థం కావటంలేదు. నా కిప్పుడు తెలుస్తోంది. నేను నిన్ను అర్థం చేసుకున్నాననుకోవటం— నువ్వెందుకిలా కాదనుకోవటం కొద్ది తెలివి తక్కువ. ఏవేవో వూహలు నాలో రేకెత్తించి వాస్తవంలో వోడించావు. నాకు తెలుసులే. ఆరోజు అలా హఠాత్తుగా విగ్రహం పోగొట్టుకుని పశువులా ప్రవర్తించానని నామీద కసి తీర్చుకుంటున్నావు. అంతేనా ఆరోజు నువ్వలా హఠాత్తుగా వెళ్ళిపోయినప్పటి నుంచి నాకీ క్షణం గుర్తొస్తేనే చాలు. మనసు వేయి రంపాలతో కోసినట్టు అనిపిస్తోంది. అక్కడికో ఎన్నిసార్లు సిగ్గు విడిచి నువ్వెంత విదిలించేస్తున్నా ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడిగాను. మనసారా క్షమార్పణ కోరుకోవాలని ఎంతగానో ఆశించాను! ఎంత చంపినా ఆశ చావలేదు. ఏరోడ్రోమ్‌కి తప్పకుండా వస్తావని చివరి క్షణం వరకూ ఎదురు చూశాను. నువ్వు రావేలేదు. అప్పుడు— అప్పుడర్థమైంది. నువ్వు నన్ను క్షమించలేదని శిక్ష విధించటానికే నిశ్చయించుకున్నావని—"

"లేదు. లేదు. నన్ను క్షమించండి. నాకీ ఉత్తరం చాలా ఆలస్యంగా అందింది."

రాజా సుజాత మాటలు విన్పించుకునే ధోరణిలో లేడు.

"అప్పుడు గూడా అంతే—పబ్లిక్ గార్డెన్‌లో నా ప్రక్కన శ్యామలని చూసి—" "నా కవన్నీ చెప్పద్దు. మీరేం సంజాయిషీ ఇవ్వనవసరంలేదు"

"ఎందుకు?—ఎలాగూ మాధవ్‌ని చేసుకుంటున్నావు గాబట్టి అనవసరం అంటావా?—"

"మీరు పొరబడ్తున్నారు. నన్నర్థం చేసుకోటం లేదు."

# ఓడిపోయాను!

"నువ్వు నన్ను బాగా అర్థం చేసుకున్నావుగా చాల్లే"

రాజా చేయి విదిలించేసుకున్నాడు.

"నన్నేమీ అనకండి. నేను వచ్చాను అంతే."

"వచ్చావులే! పాపం దెబ్బలు తగిలాయని సానుభూతి చూపించటానికి—థ్యాంక్స్!

"నీ సానుభూతి నా కేమీ అక్కర్లేదు. వెళ్ళు. ఓ అరగంట ఆలస్యం అయితే మళ్ళీ మీ బావ ఏమైపోయావోనని ఖంగారుపడి వెతుక్కొచ్చు."

అంత దుఃఖంలోను సుజాతకి అతని ఈర్ష్య చూస్తుంటే నవ్వొచ్చింది.

"నా ఇష్టం వచ్చినచోట ఇష్టం వచ్చినంత సేపు నేనుంటాను. కాదనటానికి అతనెవరు మధ్య"

"కాబోయే భర్తకి ఆ మాత్రం అధికారం లేదనటానికి నువ్వెవరు మధ్య—"

"అదేంలేదు. నాన్నగారు నన్నతనికి ఇవ్వాలను కుంటున్న మాట నిజమే. కానీ—కాని నా కిష్టం లేదు. నా ఇష్టాన్ని వాళ్ళు కాదంటే కట్టుబట్టలతో మీ దగ్గరకి వచ్చేస్తాను. మీరు మీరెప్పుడూ కాదన కండి."

"అయ్యోపాపం! ఒక్కగా నొక్క కూతురివి. అలా చేస్తే మీ నాన్న పరువు ప్రతిష్ఠ లేమై పోతాయి?—" వ్యంగ్యంగ అన్నాడు.

"మీరేం పోషణ చేసినావరే! అవేవి నాకు ఆనందాన్ని కల్పించలేవు. నాటికోసం మిమ్మల్ని పోగొట్టుకోలేను. నా కిన్ని రోజులనుంచి ఎన్న శ్శాంతిలేదు. నేను ఓడిపోయాను. నన్ను వెక్కిరించకండి. నా క్కావాల్సింది మీరు—"

"ఎలా మార్చుకో గలిగావు మనసుని? ఆలో చన్ని ఆచరణలో పెట్టే ధైర్యం లేదుగా"

"ఓడిపోయానని చెప్పటంలా!"

"అంతేనా? లేక— ఇప్పుడు నాకు మీ నాన్నకి మించిన పరువు ప్రతిష్ఠలు లభించాయనా!"

సుజాత వెంటనే తలెత్తి చూసింది. దెబ్బ తిన్నప్పుడు గిలగిలలాడే పక్షిలా కళ్ళు రెపరెపలాడి

[illegible]

"నిజం! నేనే నా మాట మర్చిపోయాను. మీ పరువు ప్రతిష్ఠలు మీ రుంచుకోండి. నా పూర్వపు రాజాని నా గుండెల్లో భద్రంగా దాచుకుంటాను" అంటూ లేచి నిలబడింది.

"సుజా!"

"నిజమే! మిమ్మల్ని చూడాలనుకుని వచ్చాను. చూశాను. వెళ్తా నింక. కాని—ఈ ప్రపంచంలో నాకంటే ఎవరూ ఎక్కువగా మీ క్షేమం కోరరు"

రాజా నిశ్శబ్దంగా ఎర్రబడిన సుజాత మొహం లోకి చూస్తుండిపోయాడు.

ఇంతలో గదిలోకి ఎవరో వచ్చారు.

"హల్లో! శ్యామా! రా—రా" ఆనందంగా పిలిచాడు రాజా.

సుజాత గిరుక్కున వెనక్కు తిరిగి చూసింది. వెంటనే తెల్లబోయింది. శ్యామంతోపాటు మాధవరావు గూడా లోపలికి వచ్చాడు.

"బావా!" సుజాత ఆశ్చర్యపోయింది.

"బాసంతీ! నువ్వు—ఇక్కడ" మాధవ్ మాటల కోసం తడుముకున్నాడు.

"రాజా! ఇతనే మాధవ్‌రావు. నేను చెప్పాలా—" శ్యామ పరిచయం చేసింది.

"ఏమిటి!" రాజా ఆశ్చర్యంగా—కుతూహలంగా చూస్తుండిపోయాడు. మాధవ్ ఈ పరిచయాల గొడవ పెట్టించుకో కుండా సుజాత దగ్గరకెళ్ళి రెండు చేతులూ పుచ్చుకుని "బాసంతీ! పొరపాటయిపోయింది. క్షమించాలి. నే నసలు హైద్రాబాద్ వచ్చిందే శ్యామలకోసం. హఠాత్తుగా మామయ్య మనిద్దరి పెళ్ళి అనటం చూసి నాకు ఖంగారుతో మతిపోయింది. ఎన్ని సార్లో నీకు చెప్పాలని ప్రయత్నంచేసి కూడ చెప్పలేకపోయాను." అని శ్యామలతో, "శ్యామా! నా మరదలు. సుజాత" అన్నాడు.

శ్యామల నవ్వుతూ ముందుకొచ్చి, "తెలుసు. ఆరోజు పబ్లిక్ గార్డెన్‌లో చూశాను" అంది.

"ఏరోజు?—" అన్నాడు మాధవ్.

"అదే! ఆరోజు రాజాతో నీ గురించి చెప్పానని చెప్పలా—"

అనుకోకుండా రాజా కళ్ళు సుజాతతో కలిశాయి. మళ్ళీ వెంటనే ఇద్దరూ చూపులు తిప్పేసుకున్నారు.


మాధవ్ మళ్ళీ సుజాత చేతులు అందుకుంటూ "మామయ్యతో ఎలా చెప్తావో అంతా నీదే భారం సుమా! మళ్ళీ అమ్మడ కావెళ్తే యేమైపోతుందోనని నిన్ననే రిజిష్టర్ మారేజ్ చేసేసుకున్నాం. బాసంతీ" అన్నాడు దీనంగా.

శ్యామల మాధవ్ చేతులు లాగేస్తూ "అంత ఖంగారు దేనికి? అదేదో వాళ్ళిద్దరూ చూసు కుంటారు" అంది.

"ఏ ఇద్దరు?" మాధవ్ ఆశ్చర్యపోయాడు.

"కన్పించటంలా?" అంటూ రాజాని వేలు పెట్టి చూపిస్తూ "మీ మరదలు ఇప్పు డిక్కడ ఎందుకుంది అనుకుంటున్నావు?" అని క్రీగంట సుజాతని చూస్తూ, "బహుశా నీ మామయ్యకి ఇది గూడా తెలిసి ఉండదు" అంది.



సుజాత పెదవులమీద చిరునవ్వు తొంగి చూసింది.

"వాట్! నిజంగా" క్షణంసేపు తీవ్రంగా ఆశ్చర్యపోయిన మాధవ్ వెంటనే రాజా చేతిని అందుకుంటూ "నిజంగా?" అన్నాడు.

"సందేహంలేదు. మీ మరదలు నేను రెండు సంవత్సరాలనుంచి ప్రాణ స్నేహితులం" అన్నాడు రాజా.

మాధవ్ వెంటనే ప్రక్కనున్న కుర్చీలో కూలబడ్తూ 'హరిదేవుడా! శ్యామా నాకీ సంగతిమాట మాత్రం తెలిసినా తిండి బాధ గురించి తప్పేది గదా!' అన్నాడు.

"అంటేమిటి?"

"ఏం తిండని చెప్పను! అన్ని రకాలు. చివరికి సోకు వచ్చే చలిమిడి గూడా. అబ్బ! అది గుర్తు కొస్తే ఇప్పుడు గూడా వాంతికి వస్తుంది." మాధవ్ మొహం వికృతంగా పెట్టాడు. శ్రోతలు ముగ్గురూ నోరు తెరుచుకుని వింటున్నారు.

"నా అవస్థ యేమని చెప్పను! సుజాతకి నామీద అసహ్యం పుట్టించాలని తిండిపోతులా ప్రవర్తించాను. ఏ వేళప్పుడు ఏ బట్ట తీసుకోవాలో తెలియని చవటలా మొహంపెట్టాను. పట్టి భయస్థుడిలా నటించాను. తిండి విషయంలో తప్ప ఇంకోటి మాట్లాడం రాని మూర్ఖుడిలా మసిలాను. అబ్బ! రెండు రోజులనుంచి ఒకటే కడుపు నొప్పి"—బాధగా పొట్ట రాచుకున్నాడు. అందరిలోకి ముందుగా సుజాత ఫక్కుమని నవ్వేసింది. శ్యామల సీరియస్‌గా చిరునవ్వు చిందించింది. రాజా కళ్ళ ముందున్న సందేహపు తెరలు తెగి క్రింద పడ్డాయి. అతని కళ్ళకి సుజాత ఎప్పటిలా ప్రపంచంలో అన్నింటికంటే ప్రియాతి ప్రియంగా కన్పించసాగింది.

కొద్ది సేపయింతర్వాత ఆ మాట ఈ మాటా చెప్పి వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. సుజాత మొహంలో ప్రసన్నత వాళ్ళతోబాటే వెళ్ళిపోయింది. పరధ్యానంగా నిలబడి శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తుండిపోయింది.

"సుజా!" రాజాకంఠం వింటూనే మనసులో ఉలిక్కిపడింది. ఆ పిలుపులో ఆప్యాయతకి మించిన ఆదుర్దా, ఆదుర్దాకి మించిన ఆప్యాయత పోటీ పడుతున్నాయి. వెంటనే ఈ లోకంలోకివస్తూ 'వెడ్తాను' అంది.

'సుజా!' రాజా చప్పున ఖంగారుగా పైట కొంగుని గట్టిగా పట్టుకున్నాడు. వెళ్ళేముందు ఒకటి అడుగుతాను—చెప్పండి. ఆరోజు నే నలా నోరు పారేసుకున్నానని మీ కిలా' వాక్యం పూర్తి చేయలేపోయింది.

"లేదు సుజా లేదు. అయినా నేను వోడిపోతా ననిగదూ నువ్వంది? గెల్చానుగా! అప్పుడనుకున్నాను. నువ్వు మనసారా ఆ మాట అనలేదని. అక్కడ ఆ సమయంలో నువ్వు లేని లోటు నాకెంత అన్పించిందని! ఉంటే పైకెత్తి గిరగిర తిప్పి 'చూశావా! నీ కన్నీళ్ళ శాపం కాలేదు. అంటే మనసులో నువ్వు నా క్షేమం కోరుతున్నట్టే!' అని చెప్పాలనిపించింది." సుజాత కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. ఒక్కసారివెళ్ళి అతని చేతుల్లో వాలిపోయి వెక్కి-వెక్కి ఏడ్వాలనిపించింది. బలవంతాన శరీరంలోవున్న శక్తినంతా కూడదీసుకుని నిగ్రహించుకుంది.

'నువ్వు గూడా నాకిది చెప్పు—ఆరోజు నే నలా పశువులా ప్రవర్తించానని నీకు బాధగా లేదూ!' అన్నాడు రాజా.

సుజాత లేదన్నట్టు తలూపుతూ 'నా మాట కాదని నిర్లక్ష్యంగా వెళ్ళిపోయారన్న కోపం తప్పితే నాకేం లేదు. చిన్న పిల్లలు చెప్పిన మాట వినకపోతే తల్లి ఒకటి వేస్తుంది. అంతమాత్రాన తల్లికి అపేక్ష లేదని అనగలమా!"

"సుజా!" చటుక్కున రాజా ముందుకువంగి సుజాత చేతిని పట్టుకుని బలంగా తన వైపు గుంజుకున్నాడు. యథాలాపంగా నిలబడిన సుజాత అనుకోకుండా అతను చేసిన ఈ పనితో తూలి వచ్చి మంచంమీద పడింది. వెంటనే భుజాల చుట్టూ చేయివేసి దగ్గరకు లాక్కున్నాడు. ఇద్దరికళ్ళు కలుసుకున్నాయి. రాజాకళ్ళు కాంతివంతమైనాయి.

"ఇంత అర్థం చేసుకునే అమ్మాయివా! అంత పెంకెగా మాట్లాడి నన్ను రెచ్చగొట్టేది!"

"అంత ప్రేమించి ప్రాణంగా చూసుకున్న మీరేనా ఇలా పరుషంగా మాటలు విసిరేది?"

రాజావెంటనే సుజాత తలని గుండెకి హత్తుకుంటూ "మాటలుకాక నాకు మిగిలిందేమిటో చెప్పమరి! ఆరోజు అలా అయిందని నామీద కసితో నువ్వు మాధవ్‌ని చేసుకోటానికి ఒప్పేసుకుంటున్నావేమోనని నాకు భయం. ఈర్ష్యతో మతిపోయినట్టయింది. నీమాట కాదన్నందుకు నే నెంత నరకం భోగించానో నీ కెలా తెలుస్తుంది [illegible] సుజా! ఒక్కటి ఆలోచించు. నీ మాట కాదనే సాహసంలేక నేను మానేసాను అనుకో! నా బదులు ఇంకోఅతను సెలెక్టయేవాడు. పేపర్లో వార్తలు చూసినప్పుడల్లా, రేడియోలో కామెంటరీ విన్నప్పుడల్లా దీనికంతటికీ కారణం నువ్వేననిపించేది. అసహ్యం వేసేది. నువ్వప్పుడు నా ఆలోచనల్ని, ఆశయాలని పంచుకునే ఆత్మీయురాలివిలాగాకుండా, నా కలల్ని నాశనం చేసే రాక్షసిలా, నా కాళ్ళకి పెనువేసుకున్న బంధంలా కన్పించేదానివి. నువ్వంటే విసుగు పుట్టేది. ఇప్పుడు పెళ్ళానన్న మాటేగాని మనసంతా నీ దగ్గరే ఉంది—" రాజా జేబులో తడుముకుని జేబురుమాలు పైకి తీసి చూపిస్తూ 'ఇదుగో చూడు. ఆరోజు పారేసుకు వెళ్ళావు. దీన్ని ఎంత భద్రంగా దాచుకున్నానో—ఒక్క నిమిషం గూడా దీన్ని వదల్లేదు. ఇప్పుడు చెప్పు—నేను చేసింది మనిద్దరికీ మంచిదేనా కాదా?"

"మీరింత వివరంగా చెప్తే నేందుకు కాదంటాను?" అతని షర్ట్‌ని గుండెల దగ్గరగా గట్టిగా పట్టుకుంటూ అంది.

"తమరింత సావకాశంగా వినే అవకాశం ఇవ్వాలిగదా!" అంటూ సుజాత జుట్టు సవరిస్తూ "సుజా! ఈ ప్రపంచంలో మగాడు పొందబోయే అన్నింటిలోకి స్త్రీ హృదయం అత్యుత్తమమైనదని, సాటిలేనిదని మాకు తెలుసు. కాని ఆ గుర్తింపుని మీ ఆడవాళ్ళు బలహీనతక్రింద తీసుకుని దానితో మా కాళ్ళని బంధించాలని చూడకూడదు.




"ఏమిటే, యీసారి ముఖచిత్రం అడ్డంగా వేశారూ?..."
"...ఏముందీ, ఆఫోటో ఎవరో పిన్నాతారది అయ్యుంటుంది..."

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
అయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

సలహా
కోల్పోయిన ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు ఆహ్లాదకరమైనది. నరాల బలంకు పైపూతకు వాడే తైలం. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు. 27/- ఏడ్రెస్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.
డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
ఆజంపురామార్కెట్ వద్ద, మలకపేట బిల్డింగ్స్
హైదరాబాద్-24 (ఆంధ్ర ప్రదేశ్)

పెప్స్ గొంతు మరియు

గుండె జబ్బులను
మీరు
నివించేయడం
మీ దగ్గు త్వరితంగా పోవును

కొందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
డి. జె. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
డిస్ట్రిబ్యూటర్లు
ఆంధ్రప్రదేశ్ : మెస్సర్స్ వినోద్ & కం.,
పో. బా. బాక్స్ 148 హైదరాబాద్-12.

# ఓడిపోయాను!

మా ప్రపంచంలోకి మమ్మల్ని స్వేచ్ఛగా వెళ్ళిపో నివ్వాలి." అన్నాడు.

సుజాత చప్పున అతని గుండెల్లో మొహం దాచేసుకుంది. చాలా సేపటినుంచి నిగ్రహించు కుంటున్న కన్నీరు కాల్వలు కట్టసాగింది. రాజా నిశబ్దంగా విడి విడిగా వదులుగావున్న సుజాత జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి నిమురుతూండిపోయాడు. కొద్ది సేపయింతర్వాత ఇందాక నువ్వన్న మాట లన్నీ మనఃపూర్వకంగా అన్నవేనా సుజా!" అన్నాడు జీరవోయిన కంఠంతో. అతనికి అసలు సుజాత స్పర్శలోనే తన శక్తి అంతా ఇమిడి ఉన్నట్టనిపిస్తోంది.

"ఏమాటలు?"

"నాకోసం మీ నాన్నావాళ్ళని కాదని కట్టు బట్టల్తో వచ్చెయ్యటం—"

"ఉహు! కాదు అబద్ధం" రోషంగా అంది.

రాజా నవ్వేసాడు. "పోన్లే! నాకు ఆ అబద్ధాలే నిజాలుగా కన్పిస్తున్నాయి. కాని— నువ్వు నిజంగా నాకోసం అలా వచ్చేస్తే—ఆ క్షణంనుంచి నాకు నీ సుఖం ముఖ్యం. నువ్వు కాదన్న పని ఏదీ చెయ్యను. చివరికి నువ్వు వద్దంటే క్రికెట్ గూడా మానేస్తాను."

సుజాత వెంటనే చేయిచాచి అతని నోరు మూసేస్తూ, లేదు లేదు. ఎప్పటికీ అలా అనను. మనకు డబ్బు లేదనే బాధ గూడా వద్దు. నేను ఉద్యోగం చేస్తాను" అంది.

"నా పిచ్చి సుజా! కట్టుకున్న భార్యకి అన్నం పెట్టలేని అసమర్థుడిని చేసుకుంటావా నువ్వు? లోకంచేత ఆ మాట నన్ను పడనిస్తావా నేను! అదిగో ఆ బల్లమీద ఆ కాగితాలు చూడు. అవన్నీ ఉద్యోగాలకి అప్లికేషన్లు. ఒకటి రైల్వేబోర్డు వాళ్ళది. ఇంకోటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది. మరోటి పోలీస్ డిపార్ట్‌మెంట్‌నుంచి. నేనేం పని చేయ నవసరంలేదుకాట. వాళ్ళ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నాను అంటే చాలుట. అన్ని సౌకర్యాలు ఇస్తా మంటున్నారు. మనిద్దరికీ ఏది నచ్చితే నేను దానికి ఒప్పుకుంటాను. సరేనా?"

సుజాత నిశ్శబ్దంగా అతనిహృదయానికి అంటుకు పోయింది.

ఇంత వివరంగా, ఇంత విశాలంగా ఆలోచించే రాజానేనా తను దూరం చేసుకోబోయింది భగవాన్!

"హార్లిక్స్ ప్లీజ్!" నర్స్ దగ్గుతూ అనటంతో ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. రాజా చప్పున సుజాతని వదిలేసాడు. సుజాత ఖంగారుపడి దూరంగా జరిగి కూర్చుంది.

"నా కాబోయే భార్య!" హార్లిక్స్ అందుకుంటూ సంజాయిషీ ఇచ్చుకున్నాడు.

"ఈ అమ్మాయా!" నర్స్ విచిత్రంగా చూసింది.

"అవును— ఏం?"

"ఈ అమ్మాయి ఉదయం వచ్చి తిరిగి వెళ్ళి పోయింది. సాయంత్రం అందరికంటే ఆలస్యంగా వస్తే టైమైపోయింది వెళ్ళిపొమ్మన్నాను" నమ్మలే నట్టు సుజాతని చూస్తూ అంది.

"ఏమిటి? నిజంగా!" తెల్లబోతూ అడిగాడు రాజా. సుజాత జరిగిందంతా క్లుప్తంగా చెప్పింది. "ఏం తెలివి? పిచ్చిదానిలా ఎండలో అక్కడా తిరుగుతున్నావా? చిన్న చీటీమీద పేరు వ్రాసి పంపకూడదూ? నేనేనా ఇక్కడ నీ కోసం ఇప్పుడొస్తావు, అప్పుడొస్తావు అని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తుంటే—అందుకే మొహం అలా వాడిపోయింది. ఇంద ఈ హార్లిక్స్ తాగు—"

"వద్దు— వద్దు" సుజాత వారించబోయింది.

"తాగమంటుంటే— విన్నవు కాదూ! ఊ!" అక్కడున్న నర్స్‌ని లక్ష్యపెట్టకుండా సుజాత నోటికి హార్లిక్స్ అందిచ్చాడు.

"మిస్టర్ రాజశేఖర్! మీ మోచేతికి బాండేజ్ ఉందన్న సంగతి మర్చిపోతున్నారు మీరు—" ధుమ ధుమలాడుతున్న మొహంతో అనేసి నర్స్ విసవిసా వెళ్ళిపోయింది. క్షణంసేపు నర్స్ మొహంలో కన్పించిన ఈర్ష్యకి సుజాత గుండెలు గర్వంతో ఉప్పొంగినాయి.

"నిజం— మీ కట్టు" అంది అతని చేతిమీద తన చేయి ఆనిస్తూ.

"ముందు నువ్వు మాట్లాడకుండా తాగు" కసిరాడు రాజా! ఎంత పిచ్చిపిల్లలా తనకోసం ఈ చుట్టుప్రక్కల ఉదయంనుంచి వాడిపోయిన మొహంతో తిరుగుతోందని తనకేం తెలుసు! ఇక్కడేమో ఎంత సేపటికీ ఎవరెవరో వస్తారుగాని తనకి కావల్సిన వ్యక్తి రాదెయ్యె సమయం! సమయానికి శ్యామలా, మాధవ్ రాకపోతే యీ అపార్థాల నీడలు మరింత చిక్కపడేవేమో! ఈర్ష్యతో గుడ్డిదైన తన మనసు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతే, అభిమానంతో రోషంతో సుజాత మరింత తలతిక్కగా మాట్లాడి వెళ్ళిపోయింది.

"సుజా! ఇంకెప్పుడైనా ఇలాటి పరిస్థితు లొస్తే ఎప్పటికైనా నేనే ఓడిపోయి నీ దగ్గరకు వచ్చేలా చేసుకో. అంతేగాని"

"వద్దు వద్దు. ఇంకెప్పుడూ వద్దు. ఒక్క నిమిషం గూడా నేను భరించలేను. అందులో మీరు ఓడిపోయారనటం అసలే భరించలేను" గ్లాసు తోసేసి ఆవేగంగా అతని గుండెల్లో తల దాచు కుంటూ అంది.

"ఎందుకని? భార్యాభర్తలైనా అపార్థాలు రాకుండా ఉంటాయా! తప్పు తెలుసుకుంటే ఓటమి ఒప్పుకోవటంలో తప్పేముంది?" ఆశ్చర్యంగా అన్నాడు.

సుజాత అడ్డంగా తల తిప్పుతూ "మీరు ఓడిపోయారు అనటం నేను సహించలేను. చివరికి నాదగ్గరైనా సరే—"

"ఎందుకని? క్షణం క్రితం విస్పష్టంగా, నిగర్వంగా నువ్వు 'ఓడిపోయాను' అనేసావు!"

"నా మాట వేరు"

"లేదు సుజా లేదు. హృదయాలు కలిసిపోయి ఆత్మలే ఏకమైపోయిన చోట గెలుపు ఓటమి ప్రసక్తే లేదు. నేను గెలిస్తే నువ్వు గెలిచినట్టే— నువ్వు ఓడిపోతే నేను ఓడిపోయినట్టే. అది మాటల్తో మనం చెప్పుకో నవసరంలేదు" అతని కనుకొలకుల్లో నీళ్ళు నిలిచాయి. క్షణంసేపు అతని కళ్ళలోకి చూస్తూండిపోయిన సుజాత మెల్లిగా అతని గుండెల్లో తలదాచేసుకుంది. రాజా చేతులు చాలా సేపటివరకూ సుజాత వాడిపోయిన మొహాన్ని, చెదిరిపోయిన జుట్టుని నిమురుతూ ఉండిపోయి నాయి. ★